క్లుప్తంగా

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఆర్డీఓ శాంతి

పొందూరు: ఎన్నికల కమిషన్ ఆదేశాలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు ఎదుర్కొవల్సి వస్తుందని శ్రీకాకుళం ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో బీఎల్ఓలు, రెవెన్యూ అధికారులతో ఇంటింటా సర్వేపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ నెల 21లోగా శత శాతం సర్వేపూర్తి చేయాలని ఆదేశించారు. ఇంటింటా సర్వేపై తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వైవీ ప్రసాద్, డీటీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



మాట్లాడుతున్న ఎంఈఓ చంద్రమౌళి

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంఈఓ చంద్రమౌళి అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సీఆర్పీలు, హెచ్ఎంలతో గురువారం సమావేశం నిర్వహించారు. పాఠ్యాంశాన్ని తరగతి గదిలో విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారు, ఎంతవరకు నేర్చుకుంటున్నారో పరిశీలించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నాడు-నేడు పనుల పురోగతిని పాఠశాలల వారీగా అడిగి తెలుసుకున్నారు.

మహిళలు స్వయం సాధికారిత సాధించాలి



కుట్టు మిషన్లు అందజేస్తున్న సంస్థ డైరెక్టర్ శ్యామం మాథ్యూస్

ఆమదావలస: మహిళలందరూ స్వయం సాధికారిత సాధించాలని న్యూలైఫ్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ డైరెక్టర్ శ్యామం మాథ్యూస్ సూచించారు. గురువారం ఆమదాలవలస పట్టణంలోని 7వ వార్డు చింతాడ గ్రామంలో న్యూ లైఫ్ హౌస్ ఆఫ్ ప్రేయర్ ప్రాంగణలో న్యూ లైఫ్ శిక్షణ కేంద్రంలో టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అలాగే వారికి సర్టిఫికెట్లు అందించారు. ఆరు నెలల పాటు శిక్షణ పొందిన మహిళలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కట్టు మిషన్లు అందించామన్నారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యూలైఫ్ టైలరింగ్ సెంటర్ ప్రాజెక్టు డైరెక్టర్ పాస్టర్ జి.కృపావరం, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు బోర చిన్నంనాయుడు, జె.కె.వెంకుబాబు, అల్లం శెట్టి ఉమామహేశ్వర రావు, పార్టీ నాయకులు బోర రమణయ్య పాల్గొన్నారు.

బూర్జలో పారిశుద్ధ్య పనులు



మురుగును తొలగిస్తున్న దృశ్యం

బూర్జ: మండల కేంద్రంలో బూర్జలో పారిశుద్ధ్య పనులు గురువారం చేపట్టారు. గ్రామంలోని మురుగు కాలువల్లో పూడికలు తీయించి సుదూర ప్రాంతాలకు తరలించారు. రోడ్లపై ఉన్న చెత్త తొలగించారు. వర్షాలు పడుతున్నందున జ్వరాలు, డయేరియా ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా బ్లీచింగ్ వేయించి క్లోరినేషన్ చేయించారు. సర్పంచ్ ఏగు అనురాధ, గ్రామాధికారులు, ఏగు రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తం



జగ్గుశాస్త్రులపేటలో అవగాహన కల్పిస్తున్న కళాకారుల బృందం

ఆమదాలవలస: సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా మెలగాలని సీఎఫ్ఎల్ అధికారి సీహెచ్ వెంకటేష్ సూచించారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి జగ్గుశాస్త్రులపేట గ్రామంలో ఆర్‌బీఐ ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్ వారి సౌజన్యంతో ఎస్.ఎస్.టీ వారుతో కళజాతి కళాకారుల ద్వారా ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాప్రదర్శన చేస్తూ సైబర్ మోసాల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930, రిజర్వ్ బ్యాంక్-ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ టోల్ ఫ్రీ నంబర్ 14448కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వలంటర్ పవన్, కళాజాతి బృందం సభ్యులు కె.శంకరరావు, ఒ.సత్యనారాయణ ఎం.లక్ష్మి, సీఎఫ్ఎల్ సిబ్బంది రామారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, సీఈసీ సభ్యురాలు పద్మప్రియ

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

నరసన్నపేట: ప్రస్తుతం రాష్ట్రంలో పేదల పక్షపాత ప్రభుత్వం కొనసాగుతోందని, పేదల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. నరసన్నపేటలోని భవానీపురం, కొత్తవీధి, నాయుడు వీధి, పుండరీకాక్ష కాలనీ, ఎస్సీ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణదాస్, పార్టీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికీ ఏదో ఒక ప్రయోజనం కలుగుతుందని, కొన్ని కుటుంబాలకు గరిష్టంగా రూ.8 లక్షల వరకు ఈ నాలుగేళ్లల్లో ప్రయోజనం కలిగిందని వివరించారు. నవరత్నాల పథకాలతో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, రైతులు, విద్యార్థులు, ఇలా అన్ని వర్గాలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో మేలు చేకూర్చారన్నారు. పేదలకు మంచి చేయడాన్ని జీర్ణించుకోలేని తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు ఈ ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారన్నారు. పేదలకు జరుగుతున్న మేలును అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంక్షేమ పథకాలు మరిన్ని అమలుకావాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యే దంపతులకు స్థానిక ఎంపీటీసీ నేతింటి రాజేశ్వరరావు, వార్డు సభ్యులు బీఎల్ శర్మ స్వాగతించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, నరసన్నపేట సర్పంచ్ బూరల్లి శంకర్, పార్టీ నాయకులు కేసీహెచ్‌బీ గుప్త, రాజాపు అప్పన్న, సురంగి నర్సింగరావు, పాగోటి రాజారావు, చీపురు కృష్ణ, పి.సాయి ప్రసాద్, పతివాడ గిరీశ్వరరావు, డేవిడ్, పెదిరెడ్ల రాము, శ్రీను, ముద్దాడ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు కోవెల వీధిలో..

నరసన్నపేట పంచాయతీ పరిధిలోని కోవెల వీధి, నేతాజీ వీధితోపాటు పరసర వీధుల్లో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్ గురువారం తెలిపారు.

'మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం'



పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న సాంబశివరావు, తవిటయ్య తదితరులు

ఎల్.ఎన్.పేట: గర్భిణులు, బాలింతల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేస్తున్నామని ఎల్.ఎన్.పేట మాజీ ఎంపీపీ శిమ్మ సాంబశివరావు అన్నారు. మండలంలోని గొట్టిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణులు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాన తవిటయ్య, అంగన్‌వాడీ కార్యకర్త పి జయలక్ష్మి, గ్రామస్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం



విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీతులసి

పాతపట్నం: వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా డిప్యూటీ డీఎండ్‌హెచ్ఓ డాక్టర్ లక్ష్మీతులసి అన్నారు. పాతపట్నం మండలం బైదలాపురం ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఆమె పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చే రోగుల వివరాలు, మందుల నిల్వలు, ఆస్పత్రి ప్రసవాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. బైదలాపురం ఆస్పత్రి డాక్టర్ శ్రీధర్, హెచ్ఎం గవిరేసు, ఆస్పత్రి సిబ్బంది లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించండి



మాట్లాడుతున్న పోలాకి తహసీల్దార్ శ్రీరాములు

నరసన్నపేట: అర్హులైన వారందరికీ ఓటర్లుగా చేర్చి, ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, రాజకీయ పార్టీల నాయకులు, బీఎల్ఏలు సహకరించాలని పోలాకి తహసీల్దార్ శ్రీరాములు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శనివారం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు ఉంటారని, పార్టీలకు చెందిన బీఎల్ఏలకు సమాచారం ఇస్తామన్నారు. సకాలంలో బీఎల్ఏలు వచ్చి ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణకు సహకరించాలన్నారు. నియోజకవర్గంలో 73 శాతం ఇంటింటా ఓటర్ల సర్వే పూర్తయిందన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ బైరాగినాయుడు, కణితి కృష్ణారావు, సురంగి నర్సిగరావు, బొబ్బాది ఈశ్వరరావు మాట్లాడుతూ డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మృతి చెందిన ఓటర్లను తొలగించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, బీజేపీ ప్రతినిధులు కరుకోల రామారావు, ఎండ శ్రీనివాస రావు, కొణిజల మణిమ్మ, ఎలక్షన్ డీటీ శరత్, సిబ్బంది లుకలాపు శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

కాలిబాటలతో మేలు



కొత్తూరులో వరి నాట్లను పరిశీలిస్తున్న డీపీఎం రేవతి

కొత్తూరు: వరి నాట్లలో కాలి బాటలతో సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయం డీపీఎం రేవతి రైతులకు తెలిపారు. మండలంలోని కలిగాం, బమ్మిడి, కొత్తూరు గ్రామాలలో వరి నాట్లను గురువారం పరిశీలించారు. ప్రతీ రైతు తనకు ఉన్న పొలంలో కనీసం కుటుంబానికి సరిపడే విస్తీర్ణంలో అయినా ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలన్నారు. వరి పొలాల గట్లపై చిక్కుడు, బంతి, కంది, అరటి, బొప్పాయి వంటి పంటలు సాగు చేయడం ద్వారా అదనపు ఆదాయం వస్తుందన్నారు. పలు గ్రామాల్లో ఎన్‌పీఎం షాపులను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన పలు రకాల కషాయాలు రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీ సూర్యనారాయణ, శోభన్ బాబు, డీఆర్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల గైర్హాజరుపై విచారణ

పొందూరు: స్థానిక సీహెచ్‌సీలో బుధవారం ఎంపీడీఓ సీపాన హరిహరరావు విజిటింగ్ చేసిన సమయంలో వైద్యులు లేరనే విషయాన్ని డీసీహెచ్ఎస్ జె.భాస్కరరావుకు తెలియజేశారు. దీంతో గురువారం డీసీహెచ్ఎస్ జె.భాస్కరరావు ఆస్పత్రికి వచ్చి విచారణ చేపట్టారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రామదాస్ కోర్టు విధుల్లో ఉన్నారని, డాక్టర్ కవిత విలేజ్ క్లీనిక్ విధులలో ఉన్నారని, ఇద్దరు వైద్యులు సెలవులో ఉన్నట్లు గుర్తించామని డీసీహెచ్ఎస్ తెలిపారు. దీనిపై నివేదికలను ఉన్నతాధికారులకు అందజేస్తానని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆమదాలవలస రూరల్: మండలంలోని కొత్త రోడ్డు వద్ద ఆమదాలవలస నుంచి శ్రీకాకుళం వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను శుక్రవారం మార్పిడి చేయనున్నారు. ఈ మేరకు ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు. రాగోలు సబ్‌స్టేషన్ పరిధిలో గల కొత్తరోడ్డు, గోపీనగర్, తోటాడ, అక్కివరం, మహాసాహెబ్‌పేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

వరద బాధిత కుటుంబాలకు సాయం

శ్రీకాకుళం కల్చరల్: హిమాచల్‌ప్రదేశ్ వరదల వల్ల నిరాశ్రయులైన కుటుంబాలకు నగరానికి చెందిన వాణిజ్యవేత్త రాజేంద్ర కర్నాని కుటుంబం బాసటగా నిలిచింది. జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ కార్య కర్తల సహకారంతో హిమాచల్‌ప్రదేశ్‌లో వరద ప్రభావిత ప్రాంతాల్లో గురువారం అన్నం పొట్లాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దినేష్ కర్నాని, కమల్ కర్నాని పాల్గొన్నారు.

మౌలిక వసతులతో గ్రామాల అభివృద్ధి



కుళాయి పనులు ప్రారంభిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

జలుమూరు: మౌలిక వసతులతో గ్రామాలు త్వరితగతిన అభివృద్ధి చెందుతాయని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. శ్రీముఖలింగంలో జల్ జీవన్ మిషన్‌లో భాగంగా రూ.21 లక్షలతో ఇంటింటా కుళాయిల పనులను గురువారం ప్రారంభించారు. ప్రజలకు పూర్తిస్థాయి రక్షిత నీరు అందిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

పనులు నాణ్యతతోపాటు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, సర్పంచ్ టి.సతీష్ కుమార్, ఎంపీటీసీ కె.హరిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకుడు బసవ వెంకటరమణ, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు కనుసు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

మార్కులు నమోదు చేయాలి



మాట్లాడుతున్న ఎంఈఓలు

హిరమండలం: ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల జరిగిన ఎఫ్ఏ-1 పరీక్షలకు సంబంధించిన మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఎంఈఓలు కె.రాంబాబు, టి.షణ్ముఖరావు సూచించారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సీఆర్పీలతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల మార్కులు శతశాతం నమోదు చేయాలన్నారు. బడిబయట విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించాలన్నారు. దివ్యాంగ చిన్నారులను గుర్తించాలన్నారు. అనంతరం జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ సీఆర్పీగా అవార్డు పొందిన సి.హెచ్.లక్ష్మిని సత్కరించారు. సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు



పాఠశాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ చక్రవర్తి

కొత్తూరు: మండలంలోని గులివిందలపేట పోలింగ్ స్టేషన్ ఏర్పాటు కోసం స్థానిక తహసీల్దార్ చక్రవర్తి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం పరిశీలించారు. పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణతోపాటు గ్రామస్తులు పోలింగ్ స్టేషన్ గులివిందలపేటలో ఏర్పాటు చేయాలని ఇటీవల జేసీకి వినతిపత్రం అందజేశారు. గులివిందలపేట నుంచి సుమారు నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న ఓంద్రుజోలలో ఉన్న పోలింగ్ స్టేషన్‌కు వెళ్లి ఓటు వేయాల్సి వస్తుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాలను తహసీల్దార్ నమోదు చేసుకున్నారు. పోలింగ్ స్టేషన్ మంజూరు కోసం జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న కెనరా బ్యాంకు మేనేజర్ ఆకాంక్షవర్మ

ఆమదాలవలస: విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమదాలవలస కెనరా బ్యాంకు మేనేజర్ ఆకాంక్షవర్మ ఆకాంక్షించారు. 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమదాలవలస శాఖ ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా కెనరా విద్యా జ్యోతి పథకం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందజేశారు. స్థానిక లక్ష్మీనగర్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు పలువురికి గురువారం స్కాలర్‌షిప్పులు అందజేశారు. 6 ,7, 8 తరగతుల్లో మెరిట్ సాధించిన విద్యార్థినులు ఒక్కొక్కరికి రూ.2500 చొప్పున, 9, 10వ తరగతిలో విద్యా సంవత్సరంలో మెరిట్‌తో పాసైన విద్యార్థినులు ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున పంపిణీ చేశారు. ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకు అధికారి కొప్పల చక్రధర్, పాఠశాల హెచ్ఎం బి.రామకృష్ణ, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

భారీ వర్షం



నరసన్నపేట: నరసన్నపేటలో కురుస్తున్న వర్షం

నరసన్నపేట: మండల కేంద్రం నరసన్నపేటతో పాటు పరిసర గ్రామాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పది రోజులుగా ఉక్కపోతకు గురైన స్థానికులు సేద తీరారు. సాయంత్రం ఐదు నుంచి 6 గంటల వరకు కుండపోత వర్షం కురిసింది. నరసన్నపేట పట్టణంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. పొలాల్లో వర్షంనీరు చేరింది. రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అన్నదాతల ఆనందం..

బూర్జ: మండలంలో గురువారం సాయంకాలం పడిన వర్షానికి రైతులకు ఊరట కలిగింది. గత రెండు వారాలుగా వర్షాలు లేకపోవడంతో మండలంలోని లంకాం, వావాం, చీడివలస, అన్నంపేట, అయ్యవారిపేట డొంకలపర్త గ్రామాల్లో ఎగువ ప్రాంత వ్యవసాయ భూములు రైతులు సాగునీటికి ఇబ్బంది పడ్డారు. వరి వెదలకు నీరులేక, ఉభాలు వేసేందుకు ఎదురుచూసిన రైతులు ప్రస్తుతం కురిసిన వర్షానికి ఆనందం వ్యక్తం చేశారు.

సస్యరక్షణతో అధిక దిగుబడులు



రైతులకు సూచనలిస్తున్న ఏఓ మోహనరావు

ఆమదాలవలస రూరల్: వరి పంట సాగు చేసే రైతులు సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించుకోవచ్చునని మండల వ్యవసాయాధికారి మెట్ట మోహనరావు అన్నారు. మండలంలో దూసి గ్రామంలో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు అందజేశారు. దీనిలో భాగంగా వరిపంట మొక్కల గణాంక విశ్లేషణ, వరిపంట పర్యావరణ విశ్లేషణ పరిశీలన జరిపినట్లు తెలిపారు. వాటికి అనుగుణంగా కలుపు, మొదటి విడత ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు తెలియజేశారు. వాతావరణం మార్పుల వల్ల రాబోయే రోజుల్లో తెగుళ్ల ఎలా నివారించుకోవాలో రైతులకు వివరించారు. అధిక ఎరువుల వల్ల పంటలకు నష్టం జరుగుతుందని సూచించారు. ప్రస్తుత వరిపంటకు కాలిబాటలు వేసుకుంటే తెగుళ్లను అరికట్టవచ్చన్నారు. వీఏఏ టి.అలేఖ్య, రైతులు పాల్గొన్నారు.

19న బహు భాషా నృత్య సంబరం




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు, నిర్వాహకులు

శ్రీకాకుళం కల్చరల్: విశాఖపట్నం స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19న బాపూజీ కళా మందిర్‌లో జరగనున్న బహుభాషా నృత్య సంబరం పోస్టర్‌ను మంత్రి ధర్మాన ప్రసాదరావు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్రా అత్యంత ప్రతిభావంతులైన కళాకారులకు చిరునామాగా అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిందన్నారు.

శ్రీకాకుళం ప్రేక్షకులకు విభిన్న నృత్య రీతులను తిలకించే అవకాశాన్ని కల్పించిన నిర్వాహకులను అభినందించారు. నృత్య సంబరం చైర్మన్ అంధవరపు కోటేశ్వరరావు మాట్లాడుతూ భారత్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన జానపద, శాస్త్రీయ నృత్యాలతో పాటు నేపాల్, ఇండోనేషియా వంటి దేశాలకు చెందిన సంప్రదాయాలను కూడా ప్రదర్శిస్తారని తెలిపారు. రాష్ట్ర కళింగ వైశ్య సంఘం అధ్యక్షుడు పట్నాల శ్రీనివాస్(కోణార్క్‌శ్రీను), డ్యాన్స్ ఫెస్టివల్ వైస్ చైర్మన్, రాష్ట్ర కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు మాట్లాడుతూ సుమారు మూడు గంటల పాటు ప్రత్యేక నృత్యాల ప్రదర్శన ఉంటుందని చెప్పారు. స్కూల్ ఆఫ్ థియేటర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన జానపద నృత్య దర్శకులు ఆర్.నాగరాజు పట్నాయక్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 5 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. కార్యక్రమంలో శ్రీకాకుళం పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు పూన్న నాగరాజు, గంట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా గురువారం పట్టణంలోని గుడివీధిలో ఉమారుద్ర కోటేశ్వరస్వామి ఆలయంలో రాజరాజేశ్వరీ అమ్మవారికి పాలు, పసుపు, కుంకుమ నీటితో అభిషేకాలు చేశారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామ మూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు సామూహికంగా లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. శ్రావణమాసాన్ని ఆహ్వానిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో అర్చకుడు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో మహాలక్ష్మీ అమ్మవారికి పాలతో భక్తులు అభిషేకాలు నిర్వహించారు.



రాజరాజేశ్వరిదేవి

రిమ్స్ అన్నపూర్ణ సేవకు విరాళం



సత్యసాయికి పూజలు చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: హయాతినగరానికి చెందిన మాజీ మున్సిపల్ చైర్మన్ కిల్లాన భోజ్ కుమార్ రిమ్స్ అన్నపూర్ణ నిత్యాన్నదాన పథకానికి సత్యసాయి భక్తులు రూ.10 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో సూర రామచంద్రరావు, కిల్లాన మాధ వరావు, రాము, గొద్దు కృష్ణ, మురళి పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
శ్రీకాకుళం
9912220343
Office mail : sklmadvt@gmail.com